జగనన్న సురక్షను విజయవంతం చేయాలి

- ఈనెల 23 నుంచి జూలై 23 వరకు కార్యక్రమం
- ప్రతీ ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవాలి
- అధికారులకు ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారుల ఆదేశం


చీపురుపల్లి: మాట్లాడుతున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్


బొండపల్లి: మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి అనుసంధానంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారులు పిలుపు నిచ్చారు. చీపురుపల్లి, బొండపల్లి, జామి, ఎస్.కోట, వేపాడ, మెరకముడిదాం, కొత్తవలస, దత్తిరాజేరు మండల పరిషత్ కార్యాలయాల్లో ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహణపై మండల అధికారులు, సచివాలయాల ఉద్యోగులతో శనివారం సమీక్షా, అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారు లు మాట్లాడుతూ 'జగనన్న సురక్ష' కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించే విధంగా మండల, గ్రామస్థాయిలో అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. జూన్ 23 నుంచి జూలై 23 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. ఎవరైనా వివిధ ధ్రువపత్రాలు, సంక్షేమ పథకాల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటుంటే వారి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. రెండో దశలో మండలస్థాయి బృందాలు తేదీలు ఖరారు చేసి సచివాలయాలకు హాజరవుతారని, అదే సమయానికి అర్జీలు అందించిన ప్రజలను ఆహ్వానించి వారి సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. పథకాలు అందని వారికి ఆగస్టు 1 నుంచి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని స్పష్టం చేశారు.

– చీపురుపల్లి, బొండపల్లి, జామి, వేపాడ,దత్తిరాజేరు, శృంగవరపుకోట, కొత్తవలస, మెరకముడిదాం


జామి: సచివాలయ సిబ్బంది, మండల ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ సతీష్


వేపాడ: సమీక్ష సమావేశానికి హాజరైన సచివాలయ ఉద్యోగులు


దత్తిరాజేరు: మాట్లాడుతున్న ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు


ఎస్.కోట: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుదర్శన్‌దొర


కొత్తవలస: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి పాపారావు


మెరకముడిదాం: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీధర్‌రాజా

క్లుప్తంగా

నాడు-నేడు పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

వేపాడ: సోంపురం ఉన్నత పాఠశాలలో చేపడుతున్న నాడు–నేడు అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ శనివారం పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని ఉపాధ్యాయులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌కు సూచించారు.

నవధాన్యాల కిట్ల పంపిణీ


బొద్దాంలో రైతులకు నవధాన్యాల కిట్లు అందజేస్తున్న సుస్థిర వ్యవసాయ కేంద్రం సిబ్బంది

వేపాడ: మండలంలోని బొద్దాం, పి.కె.ఆర్.పురం, కొండగంగుబూడి, రామస్వామిపేట గ్రామాల రైతులకు బొద్దాం సుస్థిర వ్యవసాయం కేంద్రం కో– ఆర్డినేటర్ వెంకటరావు ఆధ్వర్యంలో నవధాన్యాల విత్తనాల కిట్లను శనివారం పంపిణీ చేశారు. సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆర్‌టీఎల్ ప్రకాష్, ఆర్‌టీఓ హేమసుందర్ ప్రకృతి వ్యవసాయంపై, నవధాన్యాల సాగుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించి రైతులకు, సూచనలు సలహాలు అందించారు.

గడప గడపకూ సంక్షేమం


పథకాలను వివరిస్తున్న నాయకులు

చీపురుపల్లి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా గడప గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ అన్నారు. చీపురుపల్లి సచివాలయం-2 పరిధిలోని కొత్తఅగ్రహారంలో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నాయకులు పతివాడ రాజారావు, గిరిడ రాందాసు, మజ్జి శంకర్, కోరుకొండ దాలయ్య, ఇప్పిలి కృష్ణ, ముజీకీర్ మహ్మద్, ఒమ్మి రమేష్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

వేపాడ: జగనన్న లేఅవుట్లతో పాటు సొంత స్థలాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ లబ్ధిదారులను కోరారు. హౌసింగ్ డేలో భాగంగా ముకుందపురం, ఓబలయ్యపాలెం గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుక, సిమెంట్ అందిస్తోందని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తోందని చెప్పారు. లబ్ధిదారులు ఐకేపీ ద్వారా రుణం పొందవచ్చని తెలిపారు. సర్పంచ్ కనకరాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపీసీలతో ఆదాయం


గుర్ల: పెద్దబంటుపల్లి ఎస్‌డబ్ల్యూపీసీని పరిశీలిస్తున్న డీపీఓ శ్రీధర్‌రాజు

గుర్ల: ఎస్‌డబ్ల్యూపీసీల(చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు)తో పంచాయతీలకు అదనపు ఆదాయం చేకూరుతుందని డీపీఓ శ్రీధర్‌రాజు అన్నారు. మండలంలోని పెద్దబంటుపల్లిలో నూతనంగా నిర్మించిన ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను శనివారం పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటి నుంచి గ్రీన్ అంబాసిడర్లను తడి, పొడి చెత్తను సేకరించి ఎస్‌డబ్ల్యూపీసీకి తరలించేలా చూడాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. కేంద్రంలో వర్మీ కంపోస్టు, సేంద్రియ ఎరువు తయారు చేసి రైతులకు విక్రయించాలని సూచించారు. ఈఓపీఆర్డీ గాయత్రి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

వేపాడ: మండలంలోని గుడివాడ గ్రామంలో ఉపాధి పనులను ఎంపీడీఓ బి.ఎస్.ఎస్.కె.పట్నాయక్ శనివారం పరిశీలించారు. వేతనదారులతో మాట్లాడుతూ ఎండల తీవ్రంగా ఉన్నందున వడ దెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని, టెంట్లు వినియోగించాలని సూచించారు. అలాగే సోంపురంలో రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలని సర్పంచ్ గంగరాజును కోరారు.

విద్యాసామగ్రి వితరణ


బొండపల్లి: విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేస్తున్న ఏబీసీడీ సంస్థ ప్రతినిధులు

బొండపల్లి: మండలంలోని గిరిజన గ్రామం మూలపాడులోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏబీసీడీ స్వచ్ఛంద సేవా సంస్థ 30 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, ఇతర విద్యాసామగ్రి సమకూర్చింది. వీటిని ఆ సంస్థ ఉపాధ్యక్షుడు జి.అప్పలనాయుడు, సభ్యులు విద్యార్థులకు శనివారం పంపిణీ చేశారు.ఉపాధ్యాయులు పి.సత్యనారాయణ, జి.అప్పలనాయుడు, అంగన్‌వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

గంట్యాడ: ఎంపీపీ పీరుబండి హైమావతి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జైహింద్‌కుమార్ దంపతుల కుమారుడు లోకేష్‌కుమార్ (బాబి) పుట్టిన రోజు సందర్భంగా రామవరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను శనివారం పంపిణీ చేశారు. గంట్యాడ పీహెచ్‌సీకి రిఫ్రిజిరేటర్‌ను, నరవ హెల్త్ సబ్ సెంటర్‌కు బీపీ మెషిన్‌ను అందించారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, నాయకులు లచ్చిరెడ్డి కృష్ణ, రమేష్‌కుమార్, అప్పారావు, కరక శ్రీను, చిన్న, పతివాడ భాస్కరరావు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వద్దు


గజపతినగరం: సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి రమేష్

గజపతినగరం: విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని, గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయించాలని మండల అధికారులకు మండల ప్రత్యేక అధికారి పి.రమేష్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు అంతా సకాలంలో విధులకు హాజరు కావాలని, అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమర్పించాలని అన్నారు. రికార్డులన్నీ పక్కాగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎంపీడీఓ కె.కిశోర్‌కుమార్,ఈఓపీఆర్డీ డి.జనార్దనరావు, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, పంచాయతీ రాజ్, ఐసీడీఎస్, రెవెన్యూ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల నివేదికలు సమర్పించాలి

వేపాడ: మండలంలో శాఖల వారీగా చేపడుతున్న అభివృద్ధి పనులు, సమస్యలపై నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమర్పించాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ మండల అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కన్వర్జెన్సీ సమావేశం శనివారం నిర్వహించారు. విద్య, వైద్యం, గృహనిర్మాణ, విద్యుత్, ఉపాధి హామీ, ఐసీడీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ శాఖలపై సమీక్షించారు. ఖరీఫ్ వరి విత్తనాలకు రైతుల వివరాల నమోదు ప్రకియ, జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ, నాడు–నేడు పనులపై చర్చించారు.

'జగనన్న ఆణిముత్యాలు'కు సన్మానం

పదోతరగతిలో అధిక మార్కులు సాధించిన సర్కారు పాఠశాలల విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు' పేరుతో ప్రభుత్వం సత్కరిస్తున్న కార్యక్రమం కొనసాగుతోంది. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు శనివారం సన్మానించారు. పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు రూ. 3,000, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.2,000, తృతీయ స్థానంలో నిలిచిన వా రికి రూ. 1,000 నగదు బహుమతి అందజేశారు.

– సాక్షి నెట్ వర్క్


జామి: అలమండలో విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న సర్పంచ్ పాపమ్మ, హెచ్‌ఎం జగన్‌మోహనరావు


గంట్యాడ: రామవరం లో విద్యార్థికి మెడల్, ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎంపీపీ హైమావతి


దత్తిరాజేరు: పెదమానాపురం ఉన్నత పాఠశాలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులతో జెడ్పీటీసీ రాజేశ్వరి


గజపతినగరం: విద్యార్థులకు నగదు, జ్ఞాపికలు అందజేస్తున్న హెచ్‌ఎం గౌరినాయుడు, ఉపాధ్యాయులు


శృంగవరపుకోట: ధర్మవరం హైస్కూల్‌లో విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


చీపురుపల్లిరూరల్: కొండపాలెంలో విద్యార్థులను సత్కరిస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు,సర్పంచ్


గుర్ల: తెట్టంగి హైస్కూల్‌లో విద్యార్థినికి నగదు, మెడల్ అందజేస్తున్న నాయకులు


చీపురుపల్లిరూరల్ : గరివిడి మండలం తాటిగూడ పాఠశాలలో పతకాలు అందుకుంటున్న విద్యార్థులు


బొండపల్లి: నెలివాడలో విద్యార్థులను సత్కరిస్తున్న సర్పంచ్ కీర్తి, ఉపాధ్యాయులు


వేపాడ: వావిలపాడులో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు